**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :

8328649322, 9398236146.



# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 291 | శుక్రవారం 23-05-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.


## ఘనంగా హనుమాన్ జయంతి..

### కొండగట్టులో ప్రత్యేక అలంకారంలో ఆంజనేయస్వామి

**మల్యాల, మే 22:** రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ముఖ్యంగా జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేటలోని కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధికి భక్తులు పోటెత్తారు. బుధవారం రాత్రి నుంచి గురువారం వరకు లక్షన్నర మందికిపైగా భక్తులు అంజన్నను దర్శించుకున్నారని అంచనా. అంజన్న దీక్షాపరులతో కొండగట్టు క్షేత్రం కాషాయవర్ణాన్ని పులుముకుంది. ప్రతియేటా వైశాఖ బహుళ దశమి సందర్భంగా నిర్వహించే పెద్ద హనుమాన్ జయంతిని పురస్కరించుకుని అంజన్న సన్నిధిలో స్వామివారికి తిరుమంజనం, ద్రావిడ ప్రబంధ పారాయణములు, విశేష అభిషేకం, తులసీ అర్చన, స్వామివారికి పట్టు వస్త్రాలంకరణ చేశారు. యాగశాలలో మంగళవారం నుంచి మూడు రోజుల పాటు త్రైయాహ్నిక, త్రికుండాత్మక యజ్ఞాలను ఘనంగా నిర్వహించారు. గురువారం మహా పూర్ణాహుతి, ఊయల సేవను వైభవంగా జరిపారు.

# కేసీఆర్‌కి కవిత లేఖ


## భాజపాతో భారాస పొత్తుపై అనుమానాలు...

- వరంగల్ సభలో ఆశించినంత స్థాయిలో మీ ప్రసంగం లేదు
- ఇంకా నాయకులకు మీకు అంతరం నడుస్తుంది ... నేరుగా మీరు నాయకులను కలవడం లేదు ...
- మాకు భరోసా ఎలా కల్పిస్తారు అంటూ కవిత ఘాటు లేఖ ...

**తొవ్వ డెస్క్ ,మే 23:**

కేసీఆర్ కూతురు జాగృతి అధ్యక్షురాలు కవిత తన తండ్రి గులాబీ బాస్ కి ప్రశ్నలతో కూడిన లేఖ అస్త్రం సంధించింది ఎల్కతుర్తి సభ అనంతరం అధినేత కేసీఆర్‌కు కవిత రాసినట్టుగా ఓ లేఖ బయటికొచ్చింది. గతంలో కవిత రాసిన లేఖల్లో ఉన్న దస్తూరితో.. ఈ లేఖలోని దస్తూరీ సరిపోలుతోందని సభ విజయవంతమైనందుకు కేసీఆర్‌కు అభినందనలు తెలుపుతూనే లేఖ రాసిన కవిత.. పాజిటివ్, నెగిటివ్ ఫీడ్‌బ్యాక్ పేరిట 8 అంశాలను ప్రస్తావించారు.ఇప్పటికే గులాబీ గూటిలో కవిత వార్ ప్రారంభమైనదని అనుకుంటున్నా సమయంలో ఈ లేఖ మరింత ఘాటు గా మారింది . లేఖలో భారాస రజతోత్సవ సభలో భాజపాపై కేసీఆర్ పరిమితంగా మాట్లాడటంతో భవిష్యత్తులో ఆ పార్టీతో పొత్తు పెట్టుకుంటారన్న ఊహాగానాలు మొదలయ్యాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆ లేఖలో పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు పూర్తి ఉత్సాహంతో ఉన్నారని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని వ్యక్తిగతంగా దూషించకపోవడం చాలా మందికి నచ్చిందని పేర్కొన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం, తెలంగాణ గీతం గురించి ప్రస్తావిస్తారని భావించినట్టు తెలిపారు. మొత్తంగా అధినేత నుంచి మరింత పదునైన విమర్శలను పార్టీ శ్రేణులు ఆశించినట్టు లేఖలో పేర్కొన్నారు. ఇదే సమయంలో నెగిటివ్ ఫీడ్ బ్యాక్ పేరిట మరికొన్ని అంశాలను ప్రస్తావించారు. వక్ఫ్ బిల్లు, బీసీలకు 42శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ అంశాలను ప్రసంగంలో ప్రస్తావించలేదని అన్నారు. పాత ఇన్‌ఛార్జిలనే నియమించడంతో.. పాత పద్ధతిలోనే ఉద్యమకారులకు సదుపాయాలు కల్పించలేదన్న సమాచారం వచ్చిందని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీ-ఫామ్‌లు ఇన్‌ఛార్జిల ద్వారా కాకుండా.. అధినాయకత్వమే నేరుగా ఇవ్వాలని సూచించారు. సభా వేదికపైకి కేసీఆర్ వచ్చే వరకు మొదటి నుంచి ఉద్యమంలో ఉన్న వారితో మాట్లాడించి ఉంటే బాగుండేదని కవిత అభిప్రాయపడ్డారు. ధూం.. ధాం.. కార్యకర్తలను ఆకట్టుకోవడంలో విఫలమైందన్నారు. భాజపాను టార్గెట్ చేయాలని వ్యక్తిగతంగా తాను కూడా అనుకున్నానని, వారి బాధితురాలిని కాబట్టి అలా అనుకుని ఉండొచ్చని తెలిపారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ విఫలమైందని, భాజపా ప్రత్యామ్నాయం అవుతుందేమోనన్న ఆలోచనలు శ్రేణుల్లో ఉన్నాయని అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయకుండా భాజపాకు సహకరించామన్న భావనను ప్రజల్లోకి కాంగ్రెస్ బలంగా తీసుకెళ్లిందని కవిత పేర్కొన్నారు. ఈ పరిస్థితిని అధిగమించేందుకు నిర్దిష్ట కార్యాచరణ ప్రకటిస్తారని.. లేదా మార్గనిర్దేశనం చేస్తారని అందరూ భావించినట్టు తెలిపారు. జడ్పీ ఛైర్మన్, ఎమ్మెల్యే స్థాయి నాయకులు కూడా చాలా మంది కేసీఆర్‌ను కలవడం లేదని బాధపడుతున్నారని పేర్కొన్న కవిత.. కొంత మందికి మాత్రమే అవకాశం ఉంటుందని భావిస్తున్నారని తెలిపారు. అందరికీ అందుబాటులో ఉండాలని, ఇప్పటికైనా ఒకటి రెండ్రోజుల పాటు పార్టీ ప్లీనరీ నిర్వహించాలని కవిత సూచించారు. ఈ విషయాలపై కాస్త సీరియస్‌గా ఆలోచించాలని తండ్రి కేసీఆర్‌ను ఎమ్మెల్సీ కవిత కోరారు. ఇంత సుదీర్ఘంగా లేఖ రాసినందుకు క్షమించాలని ఆమె పేర్కొన్నారు.






## హైదరాబాద్‌కు రూ.13,954 కోట్లు

### త్వరలో అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం


### సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి



**హైదరాబాద్/హైదరాబాద్ సిటీ, మే 22:** హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దడానికి ఎన్ని నిధులైనా వెచ్చించడానికి సీఎం రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని, ఇప్పటికే పాలనాపరమైన అనుమతులు ఇచ్చిన రూ.13,954 కోట్ల పనులను త్వరలో పట్టాలెక్కిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. నగరంలో మూడు ప్రాంతాల్లో మెట్రో విస్తరణకు రూ.19,579 కోట్లతో కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. గురువారం ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి సచివాలయంలో పాత బస్తీ అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. రూ.7,400 కోట్లతో 20 టీఎంసీల గోదావరి జలాలను హైదరాబాద్‌కు తీసుకురానున్నామని తెలిపారు. యాకత్‌పురాలో 50 పడకల ఆస్పత్రి భవన నిర్మాణానికి కావలసిన స్థలానికి తక్షణమే ఎన్‌వోసీ ఇవ్వాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్‌ను ఆదేశించారు. కాగా, నిరుద్యోగ యువత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకానికి బ్యాంకర్లు సహకరించాలని భట్టి విజ్ఞప్తి చేశారు. గురువారం రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్‌ఎల్‌బీసీ) సమావేశంలో ఆయన మాట్లాడారు. జూన్ 2న రాష్ట్రావతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు ఈ పథకం మంజూరు పత్రాలు అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.6,250 కోట్లు సబ్సిడీ రూపేణా ఇవ్వనుందని తెలిపారు.

# ట్రంప్ జోక్యం లేదు

### కాల్పుల విరమణకు పాకిస్థానే దిగొచ్చింది: జైశంకర్



**న్యూఢిల్లీ, మే 22:** భారత్, పాక్ మధ్య శాంతి స్థాపనకు మధ్యవర్తిత్వం వహిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించుకోవడాన్ని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ తీవ్రంగా ఖండించారు. ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం వెనుక వాస్తవంగా ఏం జరిగిందో ఆయన నెదర్లాండ్స్‌కు చెందిన ఎన్‌వోఎస్ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వివరించారు. 'రెండు దేశాలు పరస్పరం మాట్లాడుకోవడానికి మాకు హాట్‌లైన్ వ్యవస్థ ఉంది. కాల్పుల విరమణకు సిద్ధంగా ఉన్నామని మే 10న మాకు పాక్ ఆర్మీ నుంచి సందేశం వచ్చింది. దానికి అనుగుణంగా మేం స్పందించాం' అని జైశంకర్ తెలిపారు. ఉద్రిక్తతల సమయంలో అమెరికాతో సహా అనేక దేశాలు తమతో సంప్రదింపులు జరిపాయని అయితే ద్వైపాక్షిక చర్చలతోనే సమస్య పరిష్కారమైందని ఆయన స్పష్టం చేశారు. 'అమెరికా.. అమెరికాలోనే ఉంది. ఆ దేశ ఉపాధ్యక్షుడు వాన్స్ మన ప్రధాని మోదీకి ఫోన్ చేశారు. విదేశాంగ మంత్రి రూబియో నాతో ఫోన్‌లో మాట్లాడారు. ఇతర దేశాల తరహాలోనే వారు పాక్‌తో కూడా సంప్రదింపులు జరిపారు. అదేవిధంగా కొన్ని గల్ఫ్ దేశాలు కూడా భారత్‌ను సంప్రదించాయి. రెండు దేశాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొన్నప్పుడు ప్రపంచ దేశాలు వారికి కాల్ చేయడం సాధారణమే. అయితే కాల్పుల విరమణ, సైనిక చర్యలు ఆపేయడం అనేది భారత్, పాక్ మధ్య నేరుగా జరిగిన ఒప్పందం. ఫైరింగ్ ఆగాలని పాకిస్థానీలు కోరుకుంటే దాని గురించి వారే మాకు చెప్పాలి. వారి డీజీఎంవో మా డీజీఎంవోకు ఫోన్ చేసి ఈ విషయాన్ని చెప్పాల్సి ఉంటుందని అమెరికాతో పాటు మాతో మాట్లాడిన ప్రతి ఒక్కరికీ స్పష్టంగా చెప్పాం. చివరకు అదే జరిగింది' అని జైశంకర్ వెల్లడించారు. ఇదిలా ఉండగా, ప్రతి అంశంలో పాక్‌కు వత్తాసు పలుకుతూ వస్తున్న తుర్కియే.. మొదట సీమాంతర ఉగ్రవాదాన్ని వీడాలని పాకిస్థాన్‌కు చెప్పాలని భారత్ స్పష్టం చేసింది.

# ఐటీ ఇలాకాలో బ్యూటీల తడాఖా

## శిల్పారామంలో ప్రపంచ సుందరి పోటీదారుల ఆటాపాటా

- టాలెంట్ ఫినాలేలో 24 మంది ఫైనలిస్టుల పోటాపోటీ
- 'ఢోల్ బాజే..' పాటకు ఆకట్టుకున్న నందినీ గుప్తా నృత్యం
- 'రాను.. బొంబైకి రాను' పాటకు నైజీరియా భామ స్టెప్పులు
- టాలెంట్ ఫినాలే విజేతగా ఇండోనేషియా



**హైదరాబాద్, మే 22:** హైదరాబాద్‌లో ఐటీకి చిరునామా అయిన హైటెక్ సిటీ ప్రాంతం మిస్ వరల్డ్ 2025 పోటీదారుల ఆటాపాటలతో గురువారం ఉర్రూతలూగింది. హైటెక్ సిటీలోని సైబర్‌టవర్స్‌కు ఎదురుగా ఉన్న శిల్పారామంలో ప్రపంచ సుందరీమణులు గురువారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు గడిపారు. శిల్పారామంలో మహిళా సంఘాల ఉత్పత్తులను పరిశీలించారు. కొనుగోలు చేశారు. అలాగే అక్కడున్న మట్టి పాత్రల తయారీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్న చిన్న కుండలు చేసి ఆనందించారు. అనంతరం సాయంత్రం జరిగిన టాలెంట్ ఫినాలే పోటీకి ఎంపికైన 24 దేశాల ప్రతినిధులు తమ సంగీత, నృత్య ప్రదర్శనలతో అదరగొట్టారు. అమెరికా ప్రతినిధి నృత్యంతో ప్రారంభమై దాదాపు రెండున్నర గంటలపాటు నిర్విరామంగా సాగిన ఈ కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా సాగింది. వందలాది ప్రేక్షకుల కేరింతలు, చప్పట్లతో హైటెక్ సిటీ మార్మోగిపోయింది. నాలుగు ఖండాల నుంచి ఎంపికైన 24 మంది అందాల భామలు టాప్-10 జాబితాలో చోటు సాధించాలంటే టాలెంట్ ఫినాలే పోటీలు చాలా కీలకం. దీంతో పోటీదారులంతా తమ పూర్తిస్థాయి ప్రతిభను ప్రదర్శించేందుకు ప్రయత్నించారు. ఇటీవల అత్యంత ప్రజాదరణ పొందిన 'రాను బొంబయికి రాను'... అనే తెలంగాణ జానపద పాటపై నైజీరియా భామ చేసిన ఇండో ఆఫ్రికన్ నృత్యం ఆహుతులను అమితంగా ఆకట్టుకుంది. ఫ్లోర్ డ్యాన్స్ ద్వారా ఈస్టోనియా భామ, 'ఐ లవ్ స్టోరీస్' అనే అద్భుత గీతంతో బ్రెజిల్ భామ సభికులను ఉర్రూతలూగించగా.. ఐస్ స్కేటింగ్ అద్భుత ఏవీ విన్యాసంతో నెదర్లాండ్ భామ సత్తా చాటింది. పియానోతో చెక్ రిపబ్లిక్, డ్యాన్స్‌తో అర్జెంటీనా భామ, తమ దేశ సంప్రదాయ నృత్యంతో శ్రీలంక ప్రతినిధి అనుది గుణశేఖర ప్రేక్షకులను కట్టిపడేశారు. నృత్యంతో ఇటలీ, ఏరోబిక్స్‌తో ట్రినిడాడ్, పియానోతో జర్మనీ అందాల భామలు సత్తా చాటారు. అత్యవసర వేళల్లో సీపీఆర్ ఎలా చేయాలో వేల్స్ ప్రతినిధి వినూత్నంగా ప్రదర్శించి ఆకట్టుకున్నారు. హిందీ చిత్రం రామ్‌లీలాలోని 'ఢోల్ బాజే ... పాటకు భారత ప్రతినిధి నందిని గుప్తా చేసిన నృత్యం పోటీల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆమె నృత్యం చేస్తున్నంతసేపు ప్రేక్షకులు చప్పట్లు, కేరింతలతో ఆమెను ప్రోత్సహించారు. చివరగా కెన్యా భామ జుంబా డీజేతో పోటీ ముగిసింది. చివరగా డీజేతో 24 దేశాల ప్రతినిధులు చేసిన నృత్యం విశేషంగా ఆకట్టుకుంది. అందరి ప్రదర్శన అనంతరం తొలి మూడు స్థానాలను నిర్వాహకులు ప్రకటించారు. అద్భుత పియానో ప్రదర్శనతో ఆకట్టుకున్న ఇండోనేషియా సుందరి మోనికా కేజియాను టాలెంట్ ఫినాలే విజేతగా ప్రకటించారు. కామెరూన్, ఇటలీ ప్రతినిధులు ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి. ఈ పోటీలో భారత్ తొలి మూడు స్థానాల్లోనూ నిలవకపోవడంతో కార్యక్రమానికి వచ్చిన ప్రేక్షకులు నిరాశ చెందారు. విజేతగా నిలిచిన ఇండోనేషియా భామ.. నందినీ గుప్తా ప్రాతినిథ్యం వహిస్తున్న ఆసియా ఓషియానా ఖండం నుంచి ఉండటంతో.. ఈ పోటీలో భారత్‌కు విజయావకాశాలు తగ్గాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

### భూ భారతి దరఖాస్తులకు

# స్పెషల్ సెల్

- రాష్ట్ర అవతరణ దినోత్సవం
- నాడు రెవెన్యూ అధికారుల నియామకం
- ప్రతి మండలానికి 6-8 మంది సర్వేయర్లు..
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

**ఖమ్మం/హైదరాబాద్, మే 22 :** రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన భూ భారతి-2025 చట్టం కింద వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి ఎక్కడా అవినీతికి అవకాశం లేకుండా పర్యవేక్షణకు ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టిందని, ఇందుకోసం స్పెషల్ సెల్ ఏర్పాటు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం ఖమ్మం కలెక్టరేట్‌లో భూ భారతి, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. భూభారతి చట్టం వచ్చిన తర్వాత 33 జిల్లాల్లో 29 జిల్లాల్లో ప్రత్యక్షంగా వెళ్లి సదస్సులు నిర్వహించామని, పైలెట్ ప్రాజెక్టు కింద పెట్టిన నాలుగు మండలాల్లో ఒకటైన నేలకొండపల్లిలో 3,200దరఖాస్తులు వచ్చాయని, ఇందులో 50శాతం సాదాబైనామాలు గురించి ఉన్నాయన్నారు. జూన్ 3 నుంచి 20 వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికి తహసీల్దార్‌తోపాటు రెవెన్యూ యంత్రాన్ని సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ పథకం కింద ప్రభుత్వం 4.50 లక్షల లక్షల ఇళ్లను నిర్మించనుందని, ఇందులో 1.90 లక్షల మంది లబ్ధిదారులను ఇప్పటికే ఎంపిక చేశామని, మరో 2.50 లక్షల మంది ఎంపిక కూడా త్వరలోనే పూర్తిచేస్తామన్నారు. జూన్ 2న వెయ్యి కుటుంబాలు ఇందిరమ్మ ఇళ్లలో గృహప్రవేశం చేయనున్నాయని తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం నాడు ప్రతి రెవెన్యూ గ్రామంలో రెవెన్యూ అధికారిని నియమించబోతున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల ఇళ్ల సమస్యల పరిష్కారం, అక్రిడేషన్ల మంజూరుపై ప్రెస్‌అకాడమీ చైర్మన్‌తోపాటు యూనియన్ ప్రతినిధులతో చర్చలు చేపట్టామని, త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. భూ విస్తీర్ణం, భూ లావాదేవీల ఆధారంగా ప్రతి మండలానికి 6 నుంచి 8 మంది సర్వేయర్లను నియమించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పొంగులేటి తెలిపారు. తొలి విడతలో 5 వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను తీసుకుంటున్నామని చెప్పారు. సచివాలయంలో సమీక్ష సందర్భంగా మాట్లాడుతూ లైసెన్స్‌డ్ సర్వేయర్లుగా ఎంపికైన వారికి ఈ నెల 26నుంచి శిక్షణ ఇస్తామని చెప్పారు. నిజాం కాలం నుంచి సర్వే జరగని, ఇప్పటి వరకు సర్వే రికార్డులు లేని 413నక్ష గ్రామాల్లో రీ సర్వే నెల రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు.



## రాంపురం పాకాలలేటిపై  హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలి

**పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి అఖిల పక్ష నాయకులు వినతి పత్రం అందజేత**



**తొవ్వ,గార్ల మే  22**

గార్ల రాంపురం పాకాలలేటి పైహై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులుపొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.వినతి అందించిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి  జాటో ఝాన్సీ లక్ష్మి అఖిలపక్ష నాయకులు  ఇచ్చారు.పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణానికి ఎన్ని కోట్లు ఖర్చు అవుతాడా  20 కోట్లు ఖర్చు అవుతాయని గుండా వెంకట్ రెడ్డి చెప్పగా  మీరు సోమ మంగళవారాల్లో హైదరాబాద్ కు రండి బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు.  ఈ కార్యక్రమంలో  మాజీ ఎంపీపీ మాలోత్ వెంకట్ లాల్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రావూరి వెంకటరామయ్య, వెంకట్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు షైక్ యాకూబ్ పాషా, బాదావత్ రవి,  అతిరం,  భూక్యా బాబులాల్, రాజశేఖర్, వీరస్వామి, ఆడెపు వెంకటేశ్వర్లు, పాలేరు వెంకటేశ్వర్లు,  నయీమ్, సర్వేష్, అఖిలపక్షం నాయకులు  జన సమితి నాయకులు మురళి  బిజెపి నాయకులు విమల్ కుమార్ జెన్  సిపిఐ మండల కార్యదర్శి జంపల వెంకన్న బీఎస్పీ మండల అధ్యక్షుడు  వెంకన్న, బిఆర్ఎస్ పార్టీ నాయకులు  పానుగంటి రాధాకృష్ణ, మాజీ కో ఆప్షన్  ఖదీర్ బాబా, వ్యాపారస్తులు  మహేందర్ జైన్, మహావీర్,  తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగంగా తరలించండి

**కొనుగోలు కేంద్రాలను స్వయంగా పర్యవేక్షించిన అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారి**



**తొవ్వ, కేసముద్రం,మే  22:**

కేసముద్రం మండలంలోని కల్వల ,తాళ్లపూసపల్లి గ్రామా లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ కె .వీరబ్రహ్మాచారి పరిశీలించి,కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలని అదనపు కలెక్టర్ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కల్వల గ్రామం దాన్యం కొనుగోలు కేంద్రంలో ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు లేవని, రైతులు అప్రమత్తంగా ఉన్నారని కొనుగోలు కేంద్రంలో కేవలం 500 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే ఉందని రెండు రోజులలో పూర్తిగా ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని ప్రస్తుత వాతావరణ పరిస్థితులు దృష్ట్యా అధికారులు రైతులు అప్రమత్తంగా ఉంటే ఎలాంటి నష్టం జరగకుండా ఉంటు ందని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అధికారులను నియమించి రవాణా సంబంధిత విషయాలపై ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు సంబంధిత సిబ్బంది హమాలీలు రవాణా తదితరులు సదుపాయాలపై కలెక్టర్ నిరంతరం టెలికాన్ఫరెన్స్ లు సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారని, జిల్లా కేంద్రంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజ్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి ,తాసిల్దార్ గుండు వివేక్ , రాగం ఎర్రయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై
## కార్యదర్శులకు అవగాహన సదస్సు

**ఎంపీడీవో అంబటి .సునీల్ రాజ్**



**తొవ్వ ప్రతినిధి, ఖానాపూర్, మే22:**

మండలంలోని రాగం పేట గ్రామాన్ని పైలెట్ గ్రామంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకై ఎన్నుకున్న విషయం విధితమే. ఆ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొనసాగుతుంది. మిగతా గ్రామ కార్యదర్శులకు సైతం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై అవగాహన కలిగి ఉండాలని ఉద్దేశంతో కార్యదర్శులకు అవగాహన కార్యక్రమాన్ని రాగంపేట గ్రామంలో ఎంపీడీవో అంబటి సునీల్ రాజ్ ఏర్పాటు చేయడం జరిగింది. అవగాహన కార్యక్రమంలో భాగంగా నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల కుఇంటింటికి తిరిగి పరిశీలించారు. ప్రభుత్వ నియామకాల ప్రకారం ఇంటి నిర్మాణ విధి విధానాలను పరిశీలించారు. గ్రామాల వారికి ఎన్నుకోబడిన లబ్ధిదారులు సైతం అదే పద్ధతిలో ఇంటి నిర్మాణాలు చేపట్టినందుకు ముందస్తు అవగాహన కార్యక్రమంలో భాగంగా కార్యదర్శులకు అవగాహన కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఇంజనీరింగ్ అధికారి నవీన, పంచాయతీ కార్యదర్శులు షేక్ అబేదాబేగం, మాలతి, దోమల రజిత, అనిత, పులి స్రవంతి, శ్యామల, సట్ల సుప్రజ, వరుణ్, బాలు ,సురేష్, యుగేందర్, సుధాకర్, భరత్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమగ్ర వికాసానికి
## ఉపాధ్యాయులు కృషి చేయాలి

**ఎం ఈ ఓ గవ్వ జ్యోతి**



**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: మే 22**

విద్యారుల సమగ్ర వికాసానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని రామన్నపేట మండల విద్యాధికారి గవ్వ జ్యోతి అన్నారు. గురువారం రామన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 20 నుంచి 24 వరకు జరుగుతున్న ఎఫ్.ఎల్.ఎన్ - కెపాసిటీ బిల్డింగ్ పై 5 రోజుల వృత్యంతర శిక్షణ కార్యక్రమంలో భాగంగా 3వ రోజు ఉపాధ్యాయులతో ఇంటరాక్టయ్యి తగు సూచనలిచ్చారు. ప్రాథమిక స్థాయిలోని ఉపాధ్యాయులైన మీరే దేశ నిర్మాతలని  అందువల్ల ప్రాథమిక స్థాయి మిద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగడంలో ఉపాధ్యాయుల పాత్ర గణనీయమైనదిగా ఉండాలని ఆ దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఇప్పుడు జరుగుతున్న వృత్యంతర శిక్షణ కార్యక్రమంలో మౌళిక భాషా గణిత సామర్థ్యాల సాధనే లక్ష్యంగా జరుగుతుందని బోధనా నైపుణ్యాలను మెరుగుపర్చడానికి, విద్యార్థుల అభ్యసనాన్ని పెంపొందించడానికి శిక్షణ ఉపయోగపడుతుందని తెలిపారు. శిక్షణ ఉద్దేశాన్ని నెరవేర్చే విధంగా ఉపాధ్యాయులు తమ పాఠశాలల్లో  మంచి  వాతావరణాన్ని పెంపొందించి పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా కృషి చేయాలని శూచించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ ఉయ్యాల బిక్షమయ్య, SA రహీం, పాల్వంచ హరికిషన్, సిలివేరు అనిల్ కుమార్, బి. రాములు, కోటేశ్వర్, వి. కృష్ణ, పి. శ్రీనివాసరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన
## మాజీ ఎంపీటీసీ వనం హర్షిని చంద్రశేఖర్



**యాదాద్రి జిల్లా రామన్నపేట తోవ్వ ప్రతినిధి మే 22**

కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన గోపగోని కృష్ణ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో చనిపోవడం జరిగింది.  నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం  భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి  మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి  సహకారంతో వారికి 70 వేల రూపాయల చెక్కును వారి  భార్య గిరిజ మరియు గోపగోని శంకరయ్యకి అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో కొమ్మాయడం గ్రామ శాఖ అధ్యక్షులు మోటే మారయ్య, మాజీ పాల సంఘం చైర్మన్ గురజాల అంజిరెడ్డి, ఆనంద్ యాదవ్, గోపగోని మల్లయ్య, బాతుకు ఎంకన్న, తిరుపాల ఐలయ్య ,మోటో సత్తయ్య, గోపగోని శ్రీనివాస్   పాల్గొన్నవారు.

## మతం పేరుతో దేశంలో విద్వేషం
## రెచ్చగొడుతున్న బిజెపి ప్రభుత్వం

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బండారు రవి కుమార్**




**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: మే 22**

భారత దేశాన్ని మత రాజ్యాంగా మార్చి లౌకిక, ప్రజాస్వామిక, రాజ్యాంగ విలువల్ని దెబ్బతీసి దేశాన్ని తిరోగమనం దిశగా తీసుకెళ్లే ందుకు బీజేపీ ప్రభుత్వం యత్నిస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారు రవి కుమార్ అన్నారు. గురువారం సిరిపురం సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో పార్టీ క్యాడర్ కు నిర్వహించిన రాజకీయ శిక్షణా తరగతులకు ముఖ్య వక్తగా హాజరయ్యి మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశాన్ని మత ప్రేరేపత రాజ్యాంగా మార్చి భిన్నత్త్వంలో ఏకత్వాన్ని దెబ్బతీసే కుట్ర చేస్తుంద˝న్నారు. మతరాజ్యాలుగా ఉన్న పాకిస్థాన్ ఏ పరిస్థితిలో ఉందొ చూస్తున్నమ న్నారు. ఆపరేషన్ సిందూర్ లో భాగంగా శత్రు దేశం పాకిస్థాన్ ఉగ్ర స్థావరాలపై వీరొచితంగా దాడి చేసిన సోఫియా కురేషిని ఉగ్రవాదుల సోదరి అని అభివర్ణించిన మధ్యప్రదేశ్ బిజెపి మంత్రి విజయ్ షాపై ఎందుకు చర్య తీసుకోరు అని ప్రశ్నించారు. ఉగ్రవాదులకు భరత సమాచారన్ని అందించిన జ్యోతి మల్హోత్రా ఎవరి చెల్లెలో బిజెపి ప్రభుత్వం చెప్పాలన్నారు. మతం పేరుతో మనుషుల మధ్య వైషమ్యాలు సృష్టిస్తూ హక్కులకోసం, ప్రజా సమస్యల కోసం పోరాడకుండా చేస్తుందన్నారు.దేశ సార్వభౌమాత్వాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంపు దగ్గర తాకట్టు పెట్టిందనారు. భరతదేశంపై సుంకాలు విదిస్తూ దేశంలో ఆపిల్ వంటి కంపెనీలు పెట్టొద్దని ప్రత్యక్షంగా కుట్ర చేస్తుంటే, పాకిస్థాన్ దేశానికి రుణాలు అందిస్తుంటే అమెరికా దేశానికి మోకరిల్లడం దేశ ఔన్నత్యాన్ని దెబ్బతీయడమే అన్నారు. మోడీ ప్రభుత్వం అవలంబించే మతోన్మాద, ప్రజా వ్యతిరేక చర్యలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బల్గురి అంజయ్య, శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ బడుగు రమేష్, సీనియర్ నాయకులు కందుల మల్లారెడ్డి, కునూరు వెంకటేశం,అంబటి సురేందర్ రెడ్డి,రాపోలు ప్రభాకరు, మిర్యాల భాస్కర్, దోమలపల్లి నర్సింహా,సిల్వేరు సత్తయ్య,గుంజె సైదులు, సిల్వేరు రాజు, మార్త భూపాల్, జెల్ల సత్యనారాయణ, అక్బర్,సంగి శెట్టి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాషాయమయమైన కేసముద్రం పట్టణం

**రామనామ స్మరణతో శోభయాత్ర - రామనామ స్మరణ జన్మ ధన్యం**



**తొవ్వ కేసముద్రం మే  22**

కాషాయమయమైన కేసముద్రం పట్టణం రామనామ స్మరణతో మారుమోగుతూ జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అంటూ హనుమాన్ దీక్ష స్వీకరించిన స్వాములు కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని భక్తాం జనేయ స్వామి దేవాలయం నుండి పురవీధుల గుండా అత్యంత వైభవ ంగా కోలాటాల నడుమ హను మాన్ శోభయాత్ర నిర్వహిం చారు.హనుమాన్ జయంతిని పురస్కరించుకొని దేవాలయ పూజారి శ్రవణ్ శర్మ, భాస్కర్ శర్మ ఆధ్వర్యంలో భక్తాంజనేయ స్వామి వారికి అభిషేకములు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్ష దారులు,విశ్వహిందూ పరిషత్, భజరంగదళ్ బాధ్యులు, హిందూ బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో రోడ్డు గుంతలు పూడ్చివేత



**యాదాద్రి జిల్లా :వలిగొండ: తొవ్వ ప్రతినిధి :మే  22**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామం నుండి మత్స్యగిరి గుట్టకు వెళ్లే దారి లో గుంతలు ఉండడంతో ప్రయాణికులు భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గురువారం అరూరు గ్రామ యాదవ సంఘం అధ్యక్షులు, మాజీ మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ కసిరబోయిన లింగయ్య యాదవ్ తన సొంత నిధులతో  మూడు ట్రిప్పుల  మట్టి పోసి గుంతలను పూడ్చి వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కసిరిపోయిన నరసింహ ,సాయి మల్లు, సోమయ్య ,మహేష్, మణినందన్, జక్కిడి  నర్సిరెడ్డి పాల్గొన్నారు.

## బయ్యారంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**-ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి**



**బయ్యారం,తోవ్వ,మే  22.**

బయ్యారం మండల కేంద్రంలో స్థానిక రామాలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం హనుమన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,రామాలయ ఉత్సవ కమిటీ సభ్యులు మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డినీ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ జయంతి సందర్భంగా ఆంజనేయ స్వామికి హనుమాన్ చాలీషా,అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పూజలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పూజల అనంతరం భక్తుల ఒదరూ జగ్గుతండా, బయ్యారం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు.కోదండ రామస్వామి ఫంక్షన్ హాలులో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ అన్నదాన కార్యక్రమంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు వెళ్తున్న క్రమంలో మార్గ మధ్యలో ఈ కార్యక్రమానికి హాజరయ్యానని అన్నారు.మంత్రి నీ కలిసిన స్థానిక రైతులు బయ్యారం పెద్ద చెరువు అభివృద్ధి చేయాలని కోరారు.అతి త్వరలోనే బయ్యారం పెద్ద చెరువును సందర్శిస్తానని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్,వేల్పుల శ్రీనివాస్,తిరుమల చంద్రారెడ్డి, గుంజ వీరస్వామి, చెరుకుపల్లి నాగమణి,వెంకటపతి,బానోతు రాము,లక్ష్మి, రమేష్ ,నాగరాజు, పగడాల శ్రీనివాస్,పోతుగంటి సుమన్, చెరుకుపల్లి నరసయ్య,బరిగల ఉపేందర్,రవి,వై.యస్, కొల్లా వెంకటేశ్వర్లు,పుసులూరి మాధవరావు, చల్లగుల్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## యువజన సంఘాల ఆధ్వర్యంలో
## హనుమాన్ జయంతి వేడుకలు



**తొవ్వ ,సంస్థాన్ నారాయణపురం , మే 22:**

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శ్రీ శంకరానంద స్వామి ఆశీస్సులతో యువజన సంఘాల ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఉదయం స్వామివారికి అభిషేకం నిర్వహించి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు  ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ వన్య ప్రాణుల దినోత్సవం

## డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రేనా



**తొవ్వ ప్రతినిధి, ఖానాపూర్, మే22:** జాతీయ వన్యప్రాణుల దినోత్సవం ఓడబ్ల్యు ఎల్ సొసైటీ వరంగల్ ఇంటర్నేషనల్ బయోడివర్సిడే మే 22న జరుపుకోవడం జరిగింది. పాకాల బయోడేవర్సి పార్క్ విధి ఫౌండేషన్ ఎన్జీవో నిర్మల్ మరియు ప్రతిభ ఫౌండేషన్ సొసైటీ ఎన్జీవో వారు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మాట్లాడుతూ వన్యప్రాణులను వేటాడిన, వేటకు సహకరించిన, వన్యప్రాణుల క్రయవిక్రయాలు చేసినా లేదా వన్యప్రాణులకు సంబంధించిన చర్మం, గోర్లు, కొమ్ములు, దంతాలు కలిగి ఉన్న అక్రమ వన్యప్రాణుల కలప రవాణా చేసిన మరియు వేడుక సంబంధించిన సామాగ్రి కలిగి ఉన్న వేటకు ప్రోత్సహించే సోషల్ మీడియా పోస్టులు పెట్టడం భారత వన్యప్రాణి సంరక్షణ చట్టం 1970 ప్రకారం నేరమని వారు తెలిపారు. అందుకు గాను వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం నేరము అదేవిధంగా మూడు సంవత్సరాల నుండి ఏడు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించి రూపాయలు 10000 తగ్గకుండా జరిమానా విధిస్తారు. ఈ కార్యక్రమం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నర్సంపేట మరియు అశోక్ నగర్ సెక్షన్ స్టాఫ్, తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు నియోజకవర్గంలో మెగా జాబ్ మేళా వినియోగించుకోవాలి

**- చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోడే రఘు**



**తొవ్వ ,సంస్థాన్ నారాయణపూర్ ,మే 22:** మునుగోడు నియోజకవర్గంలో కోమటిరెడ్డి సుశీలమ్మ పౌండేషన్ ఆధ్వర్యంలో జూన్ 1వ తేదీన న నిర్వహించే మెగా జాబ్ మేళా ను నిరుద్యోగ యువతీ యువకులు ఉపయోగించు కోవాలని చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోడే రఘు తెలియాజేశారు . గురువారం ఆయన తొవ్వ ప్రతినిధితో మాట్లా_డుతూ నాడు జూన్ 1 వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని 100 పైగా కంపెనీలు పాల్గొనడం జరుగుతుందన్నారు ఈ మెగా జాబ్ మేల నిరుద్యోగులుఉపయోగించుకోవాలనితెలిపారుకాంగ్రెస్ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల చిత్తశుద్ధితో ఉందని ఇప్పటికే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని మిగిలినవి పూర్తి చేస్తామని అన్నారు ఈ ఈ కార్యక్రమంలో ఇందిరా కమిటీసభ్యులు కాంగ్రెస్ పార్టీ శాఖ అధ్యక్షులు గడ్డం యాదయ్య నాయకులు బక్కతట్ల వెంకటేష్ కోణాల శివ వంగూరి శ్రీశైలం వంగూరి శేఖర్ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలిచి సత్త చాటుతాం

**బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్**



**తొవ్వ ,తొరూర్ ,మే 21:** స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలిచి సత్త చాటుతాం అని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్ అన్నారు. గురువారం రాయపర్తి మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలోఏర్పాటుచేసినా పత్రిక విలేకరుల సమావేశం మాట్లాడుతూ. బుధవారం తొర్రూర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.మా ప్రియతమ నాయకులు ఎర్రబెల్లి దయాకర్ రావు గెలిచినా ప్రతి ఎన్నికలలో మా ఝూన్సీ రెడ్డి డబ్బులతో గెలిచినట్టు చెప్పినారు ఎర్రబెల్లి దయాకర్ రావు వర్ధన్నపేట నియోజకవర్గం నుండి మూడు సార్లు ఎమ్మెల్యే గా, వరంగల్ నుండి ఒకసారి ఎంపీ గా గెలిచినా సందర్భంలో ఈ ఝూన్సీ రెడ్డి ఎవరు, ఎక్కడ ఉన్నారు..ఇప్పటికి అయిన దమ్ము ఉంటే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో మెజారిటీ స్థానాలను గెలవడం లో పోటీ పడండి.అని సవాలు విసిరారు . రైతుల వడ్లు కల్లాలలో ఉన్నాయి సమయానికి కొని, అభివృద్ధి పనులు చేసి చూపండన్నారు .ప్రతి సారి మా నాయకులు ఎర్రబెల్లి ని విమర్శిస్తే బీఆర్ఎస్ పార్టీ నాయకులు సైనికులగా పనిచేయానికి ఎప్పటికి సిద్ధంగా ఉన్నాంఅన్నారు , ప్రజల పక్షాన కొట్లాడటానికి బి ఆర్ ఎస్ ఎప్పటికి ముందువుంటున్నదని అన్నారు .ఈ కార్యక్రమం లో రాయపర్తి మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ సర్పంచ్ లు చిన్నల లక్ష్మి నారాయణ, గజావెల్లి ప్రసాద్, పి ఏ సి ఎస్ డైరెక్టర్ గబ్బేట యాకయ్య, బీఆర్ఎస్ మండల పార్టీ ముఖ్య నాయకులు భాషబోయిన సుధాకర్, కంది ప్రభాకర్, చందు రామ్, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, మైస వెంకటేశం, శ్రీనివాస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా మే -22:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి కల్పన, బీమా పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో కోరారు.యువతకు ఉపాధి అవకాశాల కల్పన కోసం ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం (పి.ఎం.ఈ.జి.పి), పేదలకు జీవిత బీమా కల్పించేందుకు ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి యోజన (పి.ఎం.జే.జే.బీ.వై), ప్రమాద బీమా కల్పించేందుకు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (పి.ఎం.ఎస్.బీ.వై) పథకాలను అమలు చేస్తుందని అన్నారు.పి.ఎం.ఈ.జి.పి పథకం దరఖాస్తు చేసుకోవాలంటే 18 సంవత్సరాలు వయస్సు,8వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలని, ఈ పథకం కింద తయారీ రంగం యూనిట్ స్థాపనకు 50 లక్షల, సేవారంగం యూనిట్స్ స్థాపనకు 20 లక్షల రూపాయలకు మించకుండా కొత్త వ్యాపారాలు ప్రారంభించేందుకు నూతన రుణాలు సబ్సిడీలు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. చిన్న మధ్య తరహా పరిశ్రమలు విస్తరణకు కూడా ఈ పథకాన్ని వినియోగించుకోవచ్చని, ఆన్ లైన్ kviconline.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.18 నుంచి 50 సంవత్సరాలు గల వారు తప్పనిసరిగా పి.ఎం.జే.జే.బీ.వై జీవిత బీమా కలిగి ఉండాలని, బ్యాంకు ఖాతా లేదా పోస్ట్ ఆఫీస్ ద్వారా ఈ పథకంలో నమోదు చేసుకోవచ్చని, 55 సంవత్సరాల వరకు ఈ పాలసీని డేటా పునరుద్ధరించుకోవచ్చని తెలిపారు. పి.ఎం.జే.జే.బీ.వై క్రింద ఏటా 436 రూపాయల ప్రీమియం చెల్లిస్తే ఏ కారణం చేత మరణించినా 2 లక్షల రూపాయల బీమా అమలు అవుతుందని అన్నారు. 18 నుంచి 70 సంవత్సరాలు గల వారు తప్పనిసరిగా పి.ఎం.ఎస్.బీ.వై ప్రమాద బీమా కలిగి ఉండాలని, బ్యాంకు ఖాతా లేదా పోస్ట్ ఆఫీస్ ద్వారా ఈ పథకంలో నమోదు చేసుకోవచ్చని, పి.ఎం.ఎస్.బీ.వై క్రింద ఏటా 20 రూపాయల బీమా చెల్లిస్తే ప్రమాదవశాత్తు మరణం లేదా శాశ్వత వైకల్యానికి 2 లక్షల రూపాయలు, పాక్షిక వైకల్యానికి లక్ష రూపాయల బీమా అమలు అవుతుందని అన్నారు.ప్రజల ప్రయోజనార్థం అమలు చేస్తున్న పి.ఎం.ఈ.జి.పి, పి.ఎం.ఎస్.బీ.వై, పి.ఎం.జే.జే.బీ.వై వంటి పథకాలను ప్రజలు తప్పనిసరిగా వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా మే -22:** ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బ్యాంకర్లను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి బ్యాంకర్లతో డీసీసీ ,డీ.ఎల్.ఆర్.సి సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ, గత సంవత్సరంతో పోలిస్తే ఇంటి రుణాలు, విద్యా రుణాలు, పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి రుణాల పంపిణీ తగ్గడానికి గల కారణాలను కలెక్టర్ సమీక్షించి ప్రాధాన్యత రంగాలలో బ్యాంకింగ్ సేవలు తగ్గకుండా చూడాలని అన్నారు. జిల్లాలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకొని అందులో పూర్తి స్థాయిలో ప్రజలు డిజిటల్ లావాదేవీలు వినియోగించేలా చూడాలని, ప్రభుత్వం తరుపున అందే పథకాలు కూడా ఆన్ లైన్ లో లబ్ధిదారులకు అందాలని అన్నారు. డిజిటల్ గ్రామాల తయారీకి సమగ్ర కార్యాచరణ 15 రోజులలో సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు.2024-25 లో జిల్లాలోని రైతులకు పంట రుణాల క్రింద 1864 కోట్లు పంపిణీ లక్ష్యానికి గాను 1358 కోట్ల పంపిణీ చేశామని, వ్యవసాయ టర్మ్ రుణాల పంపిణీ కు నిర్దేశించిన లక్ష్యం చేరుకున్నామని, ఇదే దిశగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో పెట్టుకున్న లక్ష్యాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. 2025-26 సంవత్సరంలో రైతులకు అందించే స్కేల్ ఆఫ్ లోన్ డిస్ట్రిబ్యూషన్ పెంచాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ టర్మ్ రుణాల పంపిణీ పై దృష్టి సారించాలని అన్నారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకు వ్యవసాయ టర్మ్ రుణాల లక్ష్యాల సాధనలో వెనుకబడిందని, ఈ సంవత్సరం మెరుగ్గా రుణాలు పంపిణీ చేయాలని కలెక్టర్ సూచించారు.ఎం.ఎస్.ఎం.ఈ లకు. 2024-25 లో 1364 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యం కాగా 951 కోట్ల రుణం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. 5 వేల 844 స్వశక్తి సంఘాలకు 469 కోట్ల 37 లక్షలు బ్యాంకు రుణాలు అందించామని అధికారులు తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళా సంఘాలకు రుణాల పంపిణీ పెంచాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్రింద విజయవంతంగా నడుస్తున్న వ్యాపార యూనిట్లకు ప్రచారం కల్పించాలని అన్నారు. మరో 2 నెలలో వి హబ్ కూడా అందుబాటులో వస్తుందని, మహిళలు మరింత వ్యాపార రంగంలో ఎదిగేందుకు బ్యాంకుల కూడా ముందుకు రావాలని అన్నారు .ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్ , వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్ లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలను మూసివేయాలి

**విద్యార్థి సంఘ నాయకులు గట్టు సాయిరాం**

**జమ్మికుంట, మే22**

జమ్మికుంట పట్టణం లో పర్మిషన్ లేకుండా నడుస్తున్న కాకతీయ పాఠశాలను వెంటనే మూసివేయాలని విద్యా సంఘ నాయకులు గట్టు సాయిరాం ఆరోపించారు.. ఈ సందర్భంగా సాయిరాం మాట్లాడుతూ పాఠశాలకు కనీసం స్కూల్ బోర్డు లేదని, తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ నియమ నిబంధనల ప్రకారం అనుమతి పత్రాలు కూడా విరుధంగా ఉన్నాయని ఆరోపించారు. ఒక పాఠశాల పేరు పెట్టి దానిపైన మరో పాఠశాల నడిపించడం ఎలా సాధ్యమవుతుందో అధికారులు తెలపాలని డిమాండ్ చేశారు.

# ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను కాల్చి చంపడంపై సీపీఐ(ఎం) ఖండన

**కేంద్రం ప్రభుత్వం శాంతిచర్చలు జరపాలి**

**సిపిఐ(ఎం) పార్టీ ఇల్లందకుంట మండల కార్యదర్శి చెల్పూరి రాము**

**జమ్మికుంట, మే22**



చత్తీస్‌ఘడ్‌లోని నారాయణపూర్ అడవుల్లో మావోయిస్టు పార్టీ అగ్రనేత నంబాల కేశవరావుతోపాటు 27 మంది మావోయిస్టులను కేంద్ర బలగాలు కాల్చి చంపడాన్ని సిపిఐ(ఎం) పార్టీ ఇల్లందకుంట మండల కార్యదర్శి చెల్పూరి రాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఒకవైపు మావోయిస్టులు చర్చలు జరుపుదాం, శాంతియుతంగా సమస్యను పరిష్కరిద్దాం, ఆయుధాల విషయాన్ని కూడా చర్చిద్దామంటూ కేంద్ర ప్రభుత్వానికి అనేకసార్లు విజ్ఞప్తి చేశారనీ, లేఖలు రాశారని గుర్తు చేశారు. అయినా కేంద్ర ప్రభుత్వం మూర?ంగా నక్సలైట్లను అదేవిధంగా ఆ పేరుతో గిరిజనులను కాల్చి చంపే నరహంతక చర్యలకు పాల్పడుతున్నదని విమర్శించారు. గత నాలుగు నెలల నుండి కేంద్ర బలగాలు చత్తీస్గడ్ జార?ండ్ తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దుల్లో కుబింగ్ పేరుతో దాదాపు 500 మంది నక్సలైట్లను చంపినామని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ప్రెస్ మీట్ పెట్టడం అదేవిధంగా 2026 మార్చి 31 వరకు ఈ దేశంలో నక్సలైట్లను చంపుతామని డెడ్ లైన్ పెట్టడం సరైన విధానం కాదని మావోయిస్టులు ఈ దేశంలోనే అట్టడుగు వర్గాలకు వారి సమస్యలను పరిష్కరించాలని వారు అడవి బాట పట్టారని వారితో చర్చలు జరిపి ప్రజా సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీ ఆల్ ఇండియా కార్యదర్శి నంబాల కేశవరావు ని పట్టుకుని చంపి ఎన్కౌంటర్లు మృతి చెందారని తప్పుడు సంకేతాలు ఇస్తున్నారని చత్తీస్ఘడ్ అడవుల్లో కార్పొరేట్ సంస్థలకు అక్కడ ఉండే ఖనిజ సంపాదనంతా ధారాదత్తం చేయడానికి ఆటంకంగా ఉన్నదని, ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా మావోయిస్టుల చర్చల ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించి శాంతియుత వాతావరణానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అమాయక ప్రజలపై సాగిస్తున్న నరమేధానికి స్వస్తి పలకాలని కోరారు.

# ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు




**జమ్మికుంట,మే22**

జమ్మికుంట మున్సిపల్ కార్యాల యంలో దళిత వైతాళికుడిగా పేరుగాంచిన భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు. గురువారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసారు. సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి కోసం స్వతంత్ర రాకముందు నుండే 1906 నుండి 1930 వరకు అనేక సంఘ సంస్కరణలు చేపట్టి, ఆంధ్రా సభ అనే సంస్థను స్థాపించి, 23 దళిత మహిళల హాస్టల్ లను ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప వ్యక్తి ఆయన అన్నారు. అందులో భాగంగానే దళితుల అభ్యున్నతికి సాంఘిక, సంక్షేమ కార్యక్రమాలు, దళిత మహిళల అభ్యున్నతి ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు. నేటి యువతరం ఆయన చూపిన బాటలో నడిచి, సమసమాజ స్థాపనకు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ నరేష్, వికాస్ , ఆర్.ఐ. భాస్కర్, సినియర్ అసిస్టెంట్ వాణి,టీపీబీ ఓ దీపికా, ఎస్ ఐ. మహేష్,వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్,కుమార్, మొగిలయ్య, పాషా, కుమార్ ,రాజేందర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు..

# నిఘా నీడలో హిందూ ఏక్తయాత్ర

**బందోబస్తును పరిశీలించిన పోలీసు కమిషనర్**



**కరీంనగర్ క్రైం,మే 22**

హనుమాన్ జయంతి పురస్కరించుకుని గురువారం కరీంనగర్ నగరంలో నిర్వహించిన హిందూ ఏక్తాయాత్రలో ఎటువంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్టమైన నిఘా పెట్టారు,ర్యాలీ కొరకు కేటాయించిన బందోబస్తును కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.భద్రతా చర్యలలో భాగంగా, ర్యాలీ కొరకు కేటాయించబడిన పోలీసు కమాండ్ కంట్రోల్ బస్సులో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు,వాటి పని తీరును కరీంనగర్ పోలీసు కమీషనర్ పరిశీలించారు.భద్రతకు ఎటువంటి లోపం లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు — జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు — మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :

8328649322, 9398236146.



శుక్రవారం 23 మే 2025 పేజీలు 2

తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి


## చత్తీస్‌గడ్ ఎదురు కాల్పుల్లో చింతగట్టు వాసి వివేక్ మృతి

**హసన్‌పర్తి,మే-22**

చత్తీస్‌గడ్‌లో ఇటీవల పోలీసులుకు, మావోయిస్టులకు జరిగిన ఎదురు కాల్పుల్లో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఎదురు కాల్పుల్లో అతనితోపాటు మరో 26 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఎదురుకాల్పుల్లో హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం చింతగట్టుకు చెందిన బుర్ర రాకేష్ అలియాస్ వివేక్ మృతి చెందినట్లు అక్కడి పోలీసులు నిర్ధారించారు. రాకేష్ మావోయిస్టు పార్టీలో కీలకంగా కంప్యూటర్ ఆపరేటర్ గా సేవలందించే వాడని విశ్వసనీయ సమాచారం.

# ఓరుగల్లుకు కీర్తి కిరీటం

### వరంగల్ రైల్వేస్టేషన్ వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోడీ

### ప్రజల సౌకర్యం కోసం మరిన్ని సేవలు ....

### పాల్గొన్న ప్రజాప్రతినిధులు నేతలు




**తొవ్వ ,వరంగల్ మే 23:**
అమృత్ భారత్ పథకంలో భాగంగా వరంగల్ రైల్వే స్టేషన్ ను పునరుద్ధరించబడి నూతనంగా గురువారం భారత ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. దేశంలోని ప్రధాన రైల్వే స్టేషన్లను ఆధునికీకరించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అమృత్ భారత్ పథకానికి ఇది ఒక ప్రధాన మైలురాయిగా నిలిచింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర బారీ పరిశ్రమలు ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీ భూపతి రాజా శ్రీనివాస్ వర్మ హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ తరఫున రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీ కడియం కావ్య వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి లు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , మేయర్ గుండు సుధారాణి లు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు నూతనంగా అభివృద్ధి చెందిన స్టేషన్‌ను పరిశీలించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా చేపట్టిన అభివృద్ధి చర్యలను ప్రశంసించారు..పునరుద్ధరించబడిన వరంగల్ రైల్వే స్టేషన్‌లో ఆధునిక సదుపాయాలు, శుభ్రత, విస్తృతమైన వాల్క్‌వేస్‌లు, సౌకర్యవంతమైన వేయిటింగ్ హాలులు, పర్యావరణహిత శౌచాలయాలు తదితర ఎన్నో సదుపాయాలు ఏర్పాటు చేయబడినట్లు రైల్వే అధికారులు తెలిపారు. ప్రయాణికులకు అనుకూలంగా స్టేషన్ మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ అభివృద్ధి కార్యక్రమం అమలవుతున్నదని వారు వెల్లడించారు









# వానాకాలం సాగుకు సన్నద్ధం

**- గ్రామాల్లో దుక్కులను సిద్ధం చేస్తున్న రైతులు**

**- జూన్ ప్రారంభం నుంచే పంటలు వేసేందుకు ఏర్పాట్లు**

చింతలమానేపల్లి, మే 22:

జిల్లాలో వానాకాలం సాగు కోసం రైతులు సన్నద్ధం అవుతున్నారు. విత్తనాలు, ఎరువులు సమకూర్చుకుంటూనే పంటలు వేసేందుకు దుక్కులను సిద్ధం చేసుకుంటున్నారు. నల్లమట్టి వేయడంతో పాటు జూన్ ఆరంభంలో వర్షాలు పడగానే విత్తనాలు వేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. జిల్లాలో పత్తి, వరి, సోయా, కంది, మొక్కజొన్న పంటలతో పాటు ఆరుతడి పంటలు వేసేందుకు విత్తనాలు సమకూర్చుకుంటున్నారు. యాసంగి సాగు ముగియడంతో రైతులంతా వానాకాలం పంటల సాగుపైనే దృష్టి పెట్టి భూములను చదును చేస్తున్నారు. పశువుల ఎరువులను, నల్లమట్టిని వేసి పంటలకు అనువుగా తయారు చేస్తున్నారు. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేస్తున్నారు. రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేస్తుండగా అధికారులు మాత్రం తనిఖీలు ముమ్మరం చేస్తున్నారు. నాసిరకం విత్తనాలు అమ్మకుండా చూడడంతో పాటు, గుర్తింపుపొందిన విత్తనాలు కొనుగోలు చేసేలా రైతులకు రశీదులు ఇవ్వాలని డీలర్లకు ఆదేశాలు ఇస్తున్నారు. ఇప్పటికే పలు మండలాల్లోని పోలీస్‌స్టేషన్ల పరిధిలో విత్తన, ఎరువుల డీలర్లతో సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చూడాలని ఆదేశించారు.

# రైతులు ముందస్తు సాగుకు సన్నద్ధం అవ్వాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష-ప్రకృతి వైపరీత్యాల తో కలిగే పంట నష్టాలను తగ్గించాలి**

**సాగు సమయాల్లో పాటించాల్సిన మార్పుల పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి మే 22 :

జిల్లాలో వ్యవసాయ రంగాన్ని కాపాడుకునేందుకు ముందస్తు పంటల సాగుకు రైతులు సిద్ధం కావాలని , ఈ దిశగా ప్రభుత్వం నుంచి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సాధారణంగా వానాకాలం పంట జూన్ నుండి అక్టోబర్ వరకు,యాసంగి పంట నవంబర్ నుండి మార్చ్ వరకు ఉంటుందని,కాల క్రమేణా వానాకాలం పంట నవంబర్ వరకు, యాసంగి పంట మే మొదటి వారము వరకు పొడిగింపబడుతున్నాయని, దీని వలన రైతులు చాలా నష్టపోతున్నారని కలెక్టర్ తెలిపారు.గతంలోనూ, ఇటీవల యాసంగి లోనూ ఈదురు గాలులు, అకాల, భారీ వర్షాలు, వడగళ్ళ వానలతో వరి, మొక్కజొన్న, మిర్చి, కూరగాయలు, పండ్ల తోటలకు,వేరు వేరు దశలలో ఉన్న పంటలకు నష్టం వాటిల్లిందని అన్నారు. తెలంగాణలో సాధారణంగా వడగండ్ల వానలు ఏప్రిల్ మాసం నుండి కురుస్తూ ఉంటాయని ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వడగండ్ల వానలను, భారీ వర్షాలను తప్పించుకునే ప్రయత్నంలో భాగంగా వరి పంట ముందస్తు సాగుకు రైతులు సిద్ధమవ్వాలని అన్నారు . వానా కాలం వరి పంట సాగును ముందస్తుగా చేపట్టడం వలన పంటను అక్టోబర్ 3వ వారం నుంచి నవంబర్ మొదటి వారం లోపు కోతలు జరుగుతాయని, అలాగే యాసంగి వరి నారును నవంబర్ 15 నుండి 20 కల్లా సిద్ధం చేసుకుంటే, పంటను మార్చి 3వ వారం నుండి ఏప్రిల్ మొదటి వారాని కల్లా కోసుకోవచ్చని అన్నారు. 140 రో జుల అంతకన్నా ఎక్కువ దీర్ఘకాలిక పంటలకు మే 25 నుండి జూన్ 10 మధ్యలో , 135 రోజుల పంట కాలం కలిగిన మధ్యకాలిక పంటలకు జూన్ 15 నుండి జూన్ 30 వరకు, 120 రోజుల పంట కాలం



కలిగిన పంటలకు జూలై 15%ప్త% వరకు నార్లు పోసుకోవాలని కలెక్టర్ తెలిపారు.వానాకాలం లో దీర్ఘకాలిక రకాలను సాగు చేయాలనుకునే రైతులు రోహిణి కార్తె లో అంటే మే ఆఖరి వారము లో నారు పోస్తే మంచి దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందని, జూన్ మొదటి / రెండవ వారము దాటి నార్లు పోస్తే పూత సమయం లో చలి వలన గొలుసు పూర్తిగా బయటకు రాక గింజ నల్ల పడటం, వర్షాల వలన దిగుబడి తగ్గే అవకాశం కూడా ఉంటుందని తెలిపారు. వానాకాలం పంట కోతను అక్టోబర్ 3వ వారం నుంచి నవంబర్ మొదటి వారంలోపు పూర్తి చేయడం, యాసంగి నారు నవంబర్ 15 నుంచి 30 మధ్య సిద్ధం చేసుకోవడం ద్వారా చలి వాతావరణాన్ని తప్పించుకోవడం జరుగుతుందని అన్నారు. యాసంగి లో అనురాధ కార్తె లో అంటే నవంబర్ 20 నుండి డిసెంబర్ 2 వరకు యాసంగి వరి నార్లు పోసుకోవాలని , తద్వారా ఏప్రిల్ మొదటి వారము లోపు కోతలను ముగించు కోవచ్చని అన్నారు. అకాల వర్షాలు ప్రకృతి వైపరీత్యాలనుంచి పంటలను కాపాడుకునేందుకు రైతులు ముందస్తు సాగు ముందుకు రావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పిలుపునిచ్చారు.

# పెద్ద వానోస్తే కష్టమే.. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

**అసలు పట్టణం లో డ్రైనేజీలు ఉన్నాయా లేవా అనేలా ఉంది**

**చిన్నవానకే ఇలా ఉంటే అదే పెద్ద వాన వస్తే కష్టమే**

**నివాసాల మధ్యే మురుగు నీరు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు**



జగిత్యాల టౌన్, మే 22,

జగిత్యాల పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది మెయిన్ రోడ్లు, కాలనీలలో సరైన డ్రైనేజీలు లేక పెద్ద వానలు కురిస్తే వరద రోడ్లపైనే నిలుస్తుంది.టౌన్ లో జనాభా రోజురోజుకు పెరుగుతుంది. అందుకు అనుగుణంగా డ్రైనేజీ వ్యవస్థ లేదు దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. చిన్న పాటి వర్షానికే నడిబొడ్డున ఉన్న టవర్ ప్రాంతంలో వర్షం నీరు రోడ్డు మీదికి వచ్చి చిన్న చెరువులా తలపిస్తుంది ప్రతి సంవత్సరం ఇలానే రోడ్డు పైకి నీరు చేరి వచ్చి పోయే వాహనదారుల వలన పాద చారులపై వర్షం నీరు పడి పాదచారులు ఇబ్బందుల పాలు అవుతున్నారు.వర్షాకాలం మొదలవక ముందే ఈ చిన్న పాటి వర్షంకే నీళ్లు ఇలా వస్తే ముందు వచ్చేది వర్షాకాలం ఇంకా ఎలా ఉంటుందో అని ప్రజలు వాపోతున్నారు.ఇంత పెద్ద జిల్లాలోని జగిత్యాల పట్టణం పరిస్థితి ఇలా ఉంటే చిన్న చిన్న గ్రామాల పరిస్థితి ఎలా ఉంటుందో అని అనుకుంటున్నారు. కొన్ని సంత్సరాల క్రిందట నిర్మించిన గటేరులే ఇప్పటివరకు ఉండడం మూలంగా నీరు వెళ్ళకుండా రోడ్డు పైకి వచ్చి ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. అవసరం ఉన్నచోట మోరీలు నిర్మిస్తే ఈ బాధలు ఉండవు అని ప్రజలు వాపోతున్నారు పెద్ద పెద్ద నాయకులు జగిత్యాల లో ఉండి కూడా ఏమీ లాభం లేదు అని వాపోతున్నారు తక్షణమే అధికారులు స్పందించి ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని వెడుకుంటున్నారు.మునిసిపల్ అధికారులు కొత్త భవనాలకు పర్మిషన్ ఇచ్చేప్పుడే సెట్ బ్యాక్ గుర్తించి పర్మిషేన్ ఇస్తే మంచిది రాజకీయాలకు అతీతంగా రోడ్ వెడల్పు చేసి ప్రజ ఇక్కట్లు తీర్చి జగిత్యాల అభివృద్ధికి తోడ్పడలని ప్రజలు కోరుకుంటూన్నారు.





## లింగ సమానత్వంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి

**అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత**

జగిత్యాల, మే22:



లింగ సమానత్వం పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ హై స్కూల్ లో జరుగుతున్న ఐదు రోజుల ఉపాధ్యాయులు వృత్యంతర శిక్షణ కార్యక్రమానికి హాజరై ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగిస్తూ లింగ సమానత్వం పై మాట్లాడుతూ మహిళలకు పురుషులకు రాజ్యాంగం సమాన హక్కు కల్పించింది అని మన పాఠశాలలో గాని మన ఇంటిలో గాని బాలబాలికలను సమానంగా చూడాలని కోరారు విద్యార్థులను బాగా చదివించాలి ముఖ్యంగా బాలికల విద్యను ప్రోత్సహించాలని మంచి విద్యావంతురాలైన స్త్రీ కుటుంబాన్ని చక్కగా పోషిస్తుందని తెలిపారు ప్రభుత్వ పాఠశాలలు చాలా చక్కగా పనిచేస్తున్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము జగిత్యాల అర్బన్ మండల విద్యాధికారి చంద్రకళ రిసోర్స్ పర్సన్స్ సిహెచ్ పి శ్రీనివాస్ నాయుడు కృష్ణ సాయి రాజకుమార్ చంద్రశేఖర్ దేవేందర్ రెడ్డి జగదీశ్వర్ పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ని కలిసి వినతిపత్రం సమర్పించిన గంగపుత్రులు

జగిత్యాల్ టౌన్,మే 22



జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్ లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని కలిసిన జగిత్యాల పట్టణ గంగపుత్ర సంఘ సభ్యులు.వచ్చే నెలలో జరిగే గంగమ్మ తల్లి బోనాల జాతర సందర్భంగా జగిత్యాల మున్సిపల్ ఆధ్వర్యంలో టెంట్ చలువ పందిళ్లు లైటింగ్ కుర్చీలు మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గంగమ్మ తల్లి బోనాల జాతరకు మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా గంగపుత్ర సంఘ సభ్యులు ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గుమ్ముల అంజయ్య, కుల పెద్ద మనుషులు కట్లకుంట శంకర్ ఆరుమూళ్ళ దేవయ్య సంఘ సభ్యులు బింగి రాజేశం కునారపు భీమేష్ అరుమూళ్ళ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పార్క్ సంది లో ప్రయాణమా జర పైలం

**పట్టించుకునే అధికారులే లేరా**

**రోడ్ ను త్రవ్వి అసంపూర్తిగా పూడ్చిన వైనం**

**చిన్నపాటి వర్షానికి స్కిడ్ అయి పడుతున్న వాహన దారులు పాదచారులు**

జగిత్యాల, మే22



జగిత్యాల పట్టణంలోని కొత్త బస్ స్టాండ్ సమీపంలో ఉన్న రోడ్డును గత నెలలో త్రవ్వి దానిని పుడ్చకుండా కనీసం మట్టి పోయకొండ వదిలి పెట్టిన అధికారులు ఈ రోడ్డు లో నిత్యం చాలా మంది వాహనాల ద్వారా, పాదచారులు నడుస్తుంటారు ఈ రోడ్డులో గురువారం కురిసిన వర్షానికి మొర్రు ఎక్కడ ఉన్నాయి తెలియక త్రవ్విన గుంతలో వాహన దారులు వాహనాలా మీద నుండి పడిపోవడం జరిగింది. ముందస్తుగానే ఇలా జాగుతుంది అని ఈ నెల 14వ తేదీన ప్రచురణ అయినా న్యూస్ నీ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన అధికారుల చర్యలు శూన్యం. ఇప్పటికైనా అధికారులు నిద్రలో నుంచి మేలుకోని సమస్యను పట్టించుకోని పరిష్కరించాలని పట్టణ ప్రజలు వేడుకుంటున్నారు.